కాంగ్రెస్‌ని ఆదరించండి.. ఎంపీగా తనను గెలిపించండి

● చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి

పెద్దేముల్, మే 2: కాంగ్రెస్‌పార్టీని ఆదరించండి, ఎంపీగా తనను గెలిపించండని ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి పేర్కొన్నారు. పెద్దేముల్ మండలం మంబాపూర్, కందనెల్లి, పెద్దేముల్ గ్రామాల్లో గురువారం చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎన్నికల్లో కాంగ్రెస్‌ని ఆదరించినట్లుగానే ఎంపీ ఎన్నికల్లో కూడా ఆదరించి తనను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ మాటిచ్చినట్లుగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని చెప్పారు. అందరు ఆలోచించి కాంగ్రెస్‌పార్టీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, డీసీసీబీ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, వైస్ఎంపీపీ మధులత, ఎంపీటీసీ యాలటి శ్రీనివాస్, నాయకులు గాజీపూర్ నారాయణరెడ్డి, రుద్రారం మహిపాల్‌రెడ్డి, సాయిని నారాయణరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, రాధాకృష్ణారెడ్డి, షైఫుస్ పాల్గొన్నారు.

జీవితం మొత్తం రుణపడి ఉంటా

మొయినాబాద్ రూరల్: పదిరోజులు కష్టపడి తన గెలుపుకోసం పనిచేస్తే జీవితాంతం చేవెళ్ల ప్రాంత ప్రజలకు రుణపడి ఉంటానని చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మొయినాబాద్ మండల పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్‌కి చెందిన బ్యాగరి రాజు, గడ్డం మహేందర్‌రెడ్డి, ఈగ సాయిరెడ్డి, కండికొండ మహేష్, బీజేపీ నాయకులు యాలాల గౌతమ్‌రెడ్డి, కమ్మరి శ్రీనివాస్‌చారి, ఉప్పరి సందీప్, బంటి గౌడ్ తదితరులు రంజిత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రంజిత్‌రెడ్డి వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేవెళ్లలో కాంగ్రెస్ బలంగా ఉందని తన గెలుపు కోసం పనిచేసే వారికి జీవితాంతం రుణపడి ఉంటామని భరోసానిచ్చారు. ఈ పదిరోజులు పార్టీ శ్రేణులు కష్టపడి పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తమ్మలి మాణెయ్య, టీపీసీసీ కార్యదర్శి షాబాద్ దర్శన్, పీఏసీఎస్ చైర్మన్ చంద్రారెడ్డి, నాయకులు కృష్ణారెడ్డి, గడ్డం వెంకట్‌రెడ్డి, ఈగ రవీందర్‌రెడ్డి, మాణిక్యం, కొత్తపల్లి విక్రంరెడ్డి, మహేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు. అలాగే బాకారం జాగీర్, నాగిరెడ్డిగూడ, చందానగర్ గ్రామాల్లో కాంగ్రెస్ నేతలు ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి గెలుపుకోసం ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో రంజిత్‌రెడ్డి తనయుడు గడ్డం ఆర్యన్‌రెడ్డితో కలిసి పార్టీ మండల అధ్యక్షుడు తమ్మలి మాణెయ్య, సీనియర్ నాయకులు కీసరి సంజీవరెడ్డి, కొమ్మిడి వెంకట్‌రెడ్డి, మోత్కుపల్లి రాములు, కనమామిడి బాలకృష్ణారెడ్డి, కృష్ణారెడ్డి, మహేందర్‌రెడ్డి, జంగారెడ్డి, బ్యాగరి రాజు ప్రచారంలో పాల్గొన్నారు.



మొయినాబాద్‌లో చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న బీఆర్ఎస్ నాయకులు రాజు, మహేందర్‌రెడ్డి



బడంగ్‌పేట్ మునిసిపల్ ప్లే గ్రౌండ్‌లో క్రీడాకారులను కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్‌రెడ్డికి ఓటు వేయాల్సిందిగా కోరుతున్న పారిజాతారెడ్డి

పార్లమెంట్‌లో ఎన్నికల్లో ముదిరాజ్‌లు మద్దతు ఇవ్వాలి

తాండూరు: తెలంగాణలో కాంగ్రెస్ పార్టీతోనే ముదిరాజులకు గుర్తింపు లభించిందని ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డిలు అన్నారు. గురువారం తాండూరులోని ముదిరాజులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా రంజిత్‌రెడ్డి, మనోహర్‌రెడ్డిలు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ముదిరాజుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. అనంతరం ముదిరాజుల ఆధ్వర్యంలో రంజిత్‌రెడ్డి, మనోహర్‌రెడ్డిలను గజమాలతో సన్మానించారు.

మేయర్ పారిజాత మార్నింగ్‌వాక్, ప్రచారం

సరూర్‌నగర్: చేవెళ్లలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గడ్డం రంజిత్‌రెడ్డికి మద్దతుగా గురువారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మేయర్ చిగిరింత పారిజాతానర్సింహారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇక్కడి మునిసిపల్ ప్లే గ్రౌండ్‌లో మార్నింగ్ వాక్ చేసి, అక్కడకు వచ్చిన వాకర్స్‌తో, క్రీడాకారులతో ముచ్చటించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి ఓటేసి గెలిపించాలని ఆమె వారిని కోరారు. అదేవిధంగా గుర్రంగూడలోని పలు కాలనీల్లో ఆమె పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమాల్లో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షుడు రాఘవేందర్‌రెడ్డి, పార్టీ బడంగ్‌పేట్ అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అమృతానాయుడు, కార్పొరేటర్ సుదర్శన్‌రెడ్డి, నాయకులు లక్ష్మారెడ్డి, నాగేందర్‌గౌడ్, లక్ష్మీనరసమ్మ, రమేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

చేవెళ్ల ఎంపీగా రంజిత్‌రెడ్డిని గెలిపించాలి

ఎల్‌బీనగర్: చేవెళ్ల ఎంపీగా రంజిత్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని కోరుతూ టీపీసీసీ ప్రతినిధి దేప భాస్కర్‌రెడ్డి గురువారం ఆర్‌కేపురం, సరూర్‌నగర్ డివిజన్‌లలో ప్రచారం చేశారు. డివిజన్ అధ్యక్షుడు బోయిని శంకర్‌యాదవ్, పున్న గణేష్‌నేత, యువజన కాంగ్రెస్ నాయకుడు చిలుక ఉపేందర్‌రెడ్డిల నేతృత్వంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి ప్రచారం చేశారు. మన ప్రాంత అభివృద్ధి కోసం హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బోయిని మహేందర్‌యాదవ్, నల్లెంకి ధన్‌రాజ్‌గౌడ్, పగడాల ఎల్లన్న, శ్రీకాంత్, సుధాకర్‌గౌడ్, పంతంగి రాముగౌడ్, మహేందర్‌ముదిరాజ్, ఇమ్రాన్‌అలీ, సలీం, శ్యాంసుందర్‌గౌడ్, సైదులు, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

తెలంగాణలో మెజార్టీ ఎంపీ స్థానాలు బీజేపీకే

● మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల

అల్వాల్, మే 2 (ఆంధ్రజ్యోతి): ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకపోతుందని మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. గురువారం ఆయన అల్వాల్ సర్కిల్ పరిధిలో ఇందిరానగర్, అంబేడ్కర్‌నగర్‌లో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఈటల మాట్లాడుతూ తెలంగాణ నుంచి అత్యధిక ఎంపీ సీట్లను బీజేపీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఎంపీగా తనకు అవకాశం కల్పించాలని ఆయన ప్రజలను కోరారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు అంథోని రవికిరణ్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా దళితమోర్చా అధ్యక్షుడు మురళీకృష్ణా, జిల్లా కన్వీనర్ సూజాత రజినికాంత్, మహేందర్‌రెడ్డి, దేవేందర్, బన్సల్ పాల్గొన్నారు.



అల్వాల్‌లో ఇంటింటికి ప్రచారంలో బీజేపీ శ్రేణులతో ఈటల రాజేందర్

ఈటల జమున ఇంటింటి ప్రచారం

చంపాపేట: చంపాపేట డివిజన్‌లోని శ్రీనిధికాలనీ, దుర్గానగర్‌కాలనీ, నిర్మలానగర్‌కాలనీ, క్రాంతినగర్‌కాలనీ, రాజిరెడ్డినగర్‌కాలనీలలో గురువారం మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌కు మద్దతుగా ఆయన సతీమణి ఈటల జమున బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కార్పొరేటర్ వంగా మధుసూదన్‌రెడ్డితో కలిసి ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కమలంపువ్వు గుర్తుకు ఓట్లేసి ఈటలను భారీ మెజార్టీతో గెలిపించాలని జమున ఓటర్లను కోరారు. కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, నాయకులు సద్ది సందీప్‌రెడ్డి, దశరథ్ గౌడ్, సుంకరి రమేష్‌గౌడ్, శ్రీనివాసనాయుడు, రజిత, కవిత, శైలజ పాల్గొన్నారు.



ఈటలను గెలిపించాలని కోరుతూ దుర్గానగర్‌కాలనీలో ప్రచారం చేస్తున్న ఆయన సతీమణి జమున, కార్పొరేటర్ వంగా మధుసూదన్‌రెడ్డి

ఈటలను గెలిపించాలని ప్రచారం

హయత్‌నగర్: డివిజన్ పరిధిలోని అరుణోదయ నగర్‌కాలనీ, భాగ్యలత, బీడీఎల్‌కాలనీ, సాయినగర్ కాలనీలలో గురువారం హయత్‌నగర్ కార్పొరేటర్ కల్లెం నవజీవన్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌కు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు బండారు భాస్కర్, పారంద మహేష్, సంధ్య, అశోక్, గోవిందచారి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డోర్ టు డోర్ క్యాంపెయిన్

మచ్చబొల్లారం: మచ్చబొల్లారం డివిజన్ కౌకూర్ హరిజనబస్తీ, మల్లారెడ్డినగర్‌లో గురువారం మల్కాజిగిరి బీజేపీ లోక్‌సభ అభ్యర్థి ఈటల రాజేందర్ డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేశారు. తాను గతం లో ఇక్కడే ఉన్నానని ఇక్కడి సమస్యలు అనువనువు తనకు తెలుసని, అవకాశం కల్పించి గెలిపించండి ప్రతి ఒక్కరిని గుండెల్లో పెట్టి చూసుకునే బాధ్యత నాది అని అన్నారు. మాణిక్యరెడ్డి, అజయ్‌రెడ్డి, వినయ్, పద్మిని, గోపి పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే, కార్పొరేటర్ ప్రచారం

రామంతాపూర్: మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌కు మద్దతుగా హబ్సిగూడ డివిజన్ పరిధిలోని రవీంద్రనగర్, సాయి చిత్రానగర్ లలో గురువారం ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ కక్కిరేణి చేతన, డివిజన్ అధ్యక్షుడు హరీష్‌లు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈటలను కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

అంబేడ్కర్‌నగర్‌లో ఎమ్మార్పీఎస్ ప్రచారం

జవహర్‌నగర్: మల్కాజిగిరి బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌కే మా మద్దతు ప్రకటిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డెపల్లి శివకుమార్ అన్నారు. గురువారం జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని అంబేడ్కర్‌నగర్, కొత్త గుడిసేల బస్తీలలో ఎమ్మార్పీఎస్ నాయకులు బీజేపీ అభ్యర్థిని గెలిపించాలంటూ ఇంటింటి ప్రచారం చేశారు. నగునూరి ప్రభాకర్, డాక్టర్ యాదగిరి పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

అబ్దుల్లాపూర్‌మెట్: బాటసింగారం రైతుసేవా సహకార సంఘంలో సభ్యురాలైన కుత్బుల్లాపూర్‌కు చెందిన కూతాడి పోచమ్మ మృతిచెందడంతో సంఘం ద్వారా ఆమె కుటుంబానికి రూ. 25వేలను సంఘం చైర్మన్ చేగూరి భరత్‌కుమార్ గురువారం అందజేశారు. సంఘం డైరెక్టర్ రాములు, బాలనర్సింహ పాల్గొన్నారు.

కేఎల్లార్‌తో నాకు పోలికా ?

● సీఎం రేవంత్ వ్యాఖ్యలపై మండిపడ్డ మాజీ మంత్రి సబితారెడ్డి

సరూర్‌నగర్, మే 2(ఆంధ్రజ్యోతి): అసెంబ్లీ ఎన్నికల్లో తనకు, కాంగ్రెస్ అభ్యర్థి కేఎల్లార్‌కు మధ్య ఓట్ల తేడా దాదాపు 60 వేలు ఉన్నదని, మూడో ప్లేస్‌లో నిలిచిన అలాంటి వ్యక్తితో తనకు పోలికా?.. అని మాజీమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితారెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి బాలాపూర్ చౌరస్తాలో జరిగిన కార్నర్ మీటింగ్‌కు హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ మొన్నటి ఎన్నికల్లో కేఎల్లార్‌ను గెలిపిస్తే నియోజకవర్గమంతా అభివృద్ధి చెందేదని, ఎట్లనో అట్ల సబితమ్మ తప్పించుకున్నదని వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. కాగా బుధవారం రాత్రి మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని నందిహిల్స్ చౌరస్తాలో బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో సబితారెడ్డి మాట్లాడుతూ రేవంత్ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. మొన్నటి ఎన్నికల్లో తాను లక్షా ఇరవై ఆరు వేలకు పైగా ఓట్లు సాధించానని, కేఎల్లార్ కేవలం 70వేల దగ్గరే ఆగిపోయారని ఎద్దేవా చేశారు. రెండో స్థానంలో నిలిచిన బీజేపీకే ఆయన 30వేల ఓట్ల దూరంలో ఉన్నాడని, ఫస్ట్ ప్లేస్‌లో నిలిచిన తనకు కేఎల్లార్ 60వేల దూరంలో ఉన్నాడని, అలాంటి అభ్యర్థితో తనను పోల్చడం రేవంత్ స్థాయికి తగదని ఆమె సున్నితంగా హెచ్చరించారు. తాను బీజేపీకి ప్రచారం చేస్తున్నట్టుగా సీఎం చేసిన వ్యాఖ్యలపైనా ఆమె స్పందిస్తూ.. బీజేపీకి ఎవరు ఊడిగం చేస్తున్నారో అందరికీ తెలుసునని అన్నారు. తనతో పాటు తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు మొత్తం చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని, తమ అభ్యర్థి కాసానిని భారీ మెజారిటీతో గెలిపించుకోవడమే తమ లక్ష్యమని సబిత స్పష్టం చేశారు. మీర్‌పేట్ మేయర్ దుర్గాదీప్‌లాల్, డిప్యూటీ మేయర్ విక్రమ్‌రెడ్డి, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ భూపాల్‌రెడ్డి, పార్టీ అధ్యక్షుడు కామేశ్‌రెడ్డి, విజయలక్ష్మి, మాజీ ఎంపీపీ లావణ్యబీరప్ప, కార్పొరేటర్లు పాల్గొన్నారు.



కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న సబితారెడ్డి

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కుక్కల బెడద నివారణకు చర్యలు

● బ్లూక్రాస్ సంస్థకు సమాచారమిచ్చిన అధికారులు

సరూర్‌నగర్, మే 2(ఆంధ్రజ్యోతి): మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని 14వ డివిజన్ త్రివేణినగర్ కాలనీలో ఇటీవల వీధి కుక్కలు స్వైర విహారం చేసి 14 మందిని గాయపరిచిన సంగతి విదితమే. దీనిపై బుధవారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన 'త్రివేణినగర్‌లో కుక్కల స్వైర విహారం' అనే వార్తకు మునిసిపల్ అధికారులు స్పందించారు. ఈ మేరకు బ్లూక్రాస్ సంస్థకు సమాచారం అందించి వారి సూచనల మేరకు తమ సిబ్బందితో కుక్కలను బంధించి అటవీ ప్రాంతంలో విడిచిపెట్టారు. కుక్కలను బ్లూక్రాస్ సంస్థకు సైతం అప్పగించినట్లు అధికారులు పేర్కొన్నారు.



కుక్కలను బంధిస్తున్న మునిసిపల్ సిబ్బంది

ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు

ఎల్‌బీనగర్ : ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని జీహెచ్ఎంసీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ దరిపల్లి రాజశేఖర్‌రెడ్డి హెచ్చరించారు. లింగోజిగూడ డివిజన్ పరిధిలోని జనప్రియకాలనీ-వడ్డెరబస్తీ ప్రాంతాన్ని ఆయన గురువారం పరిశీలించారు. ఇక్కడ రూ. 3కోట్లతో నిర్మించిన బాక్స్‌డ్రైన్‌ను తొలగించాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వైఎస్ఆర్‌గార్డెన్ వెనకాల స్థలయజమాని డ్రైనేజీని తన ఇష్టానుసారంగా తొలగిస్తున్నాడని స్థానికులు రాజశేఖర్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. దీంతో ఆయన ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. బాక్స్‌డ్రైన్ 22 కాలనీలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని దీనిని మారిస్తే ఆయా కాలనీల వాసులు ఇబ్బందుల పాలవుతారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

ఓపెన్ నాలా శుభ్రం

హయత్‌నగర్, మే 2 (ఆంధ్రజ్యోతి): తుర్కయంజాల్ మున్సిపాలిటీలోని మాసబ్ చెరువు కాలువ, గ్రామంలోని ప్రకాష్‌నగర్, మిధానీ కాలనీలోని ఓపెన్ నాలాను గురువారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ హరితధన్‌రాజ్‌గౌడ్ శుభ్రం చేయించారు. కొంత కాలంగా నాలాలో చెత్తా, చెదారం పేరుకుపోయి ఎక్కడిక్కడే నీరు నిలిచి ఇబ్బంది కలుగుతుంది. దీంతో ఆయా కాలనీల ప్రజలు వైస్ చైర్‌పర్సన్‌కు ఫిర్యాదు చేయడంతో స్పందించి మున్సిపాలిటీ సిబ్బందితో నాలా మొత్తాన్ని శుభ్రం చేయించారు. అక్కడక్కడ ఇరిగిపోయిన మ్యాన్‌హోల్‌లను పరిశీలించారు. మాసబ్‌చెరువు కాలువలో చెత్తను, చెట్లను జేసీబీతో తొలగించారు. కార్యక్రమంలో ఆపిల్ కాలనీ అధ్యక్షుడు చెన్నారెడ్డి, హరిశంకర్, మల్లెల రవిశేఖర్, మహ్మద్‌గౌస్, పాషా, నారాయణ పాల్గొన్నారు.



ఓపెన్ నాలాను శుభ్రం చేయిస్తున్న వైస్ చైర్‌పర్సన్ హరిత ధన్‌రాజ్‌గౌడ్

టీపీసీసీ సేవాదళ్ సెక్రెటరీగా నర్సింగ్‌రావు

అబ్దుల్లాపూర్‌మెట్, మే 2(ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సెక్రెటరీగా పెద్దఅంబర్‌పేట్‌కు చెందిన సీనియర్ నాయకుడు దాసరి నర్సింగ్‌రావు నియమితులయ్యారు. ఈ మేరకు ఆల్‌ఇండియా కాంగ్రెస్ సేవాదళ్ చీఫ్ ఆర్గనైజర్ లాల్‌జీదేశాయ్ ఉత్తర్వులు జారీ చేయగా నియామక పత్రాన్ని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి గురువారం నర్సింగ్‌రావుకు అందజేశారు. ఈ సందర్భంగా నర్సింగ్‌రావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన పదవి బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర, జిల్లా కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



నేడు కాగడాల ప్రదర్శన

వనస్థలిపురం, మే 2(ఆంధ్రజ్యోతి): ఎల్‌బీనగర్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద శుక్రవారం(నేడు) కాగడాల నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నామని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారెడ్డి, శ్యాంచరణ్‌రెడ్డి అన్నారు. ఎల్‌బీనగర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఢిల్లీ పోలీసులు సీఎంకి నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ శుక్రవారం(నేడు) సాయంత్రం 6గంటలకు ఎల్‌బీనగర్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఎల్‌బీనగర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుర్రం శ్యాంచరణ్‌రెడ్డి ఆధ్వర్యంలో కాగడాల నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ విద్యార్థి, యువజన నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు గణేష్‌రెడ్డి, విద్యారెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారెడ్డి, శ్యాంచరణ్‌రెడ్డి

కాంగ్రెస్‌లో చేరిన పద్మశాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు

అబ్దుల్లాపూర్‌మెట్, మే 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని తారామతిపేటకు చెందిన తెలంగాణ పద్మశాలీ సంఘం అధ్యక్షుడు, హైదరాబాద్ వ్యవసాయ కమిటీ మాజీ డైరెక్టర్ గోశిక యాదగిరి, పద్మశాలీ సంఘం కార్యదర్శి నారని నరసింహ గురువారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కాంగ్రెస్ కుండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్లాడుతూ ఎంపీ ఎన్నికల్లో చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో తారామతిపేట ఎంపీటీసీ చేగూరి వెంకటేశ్, ఎరుకల భాస్కర్‌గౌడ్, కర్రె ఐలయ్య, గోశిక పాండు, సోమ జంగయ్య పాల్గొన్నారు.



ఎమ్మెల్యే మల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న యాదగిరి, నరసింహ తదితరులు

కాంగ్రెస్‌తోనే సంక్షేమ పథకాలు అందుతాయి

హయత్‌నగర్: భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ గురువారం తుర్కయంజాల్‌లోని పలు కాలనీలలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, తుర్కయంజాల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ మల్‌రెడ్డి అనురాధ రాంరెడ్డి, అభ్యర్థి సతీమణి డింపుల్‌తో కలిసి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీతోనే సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు జరుగుతాయంటు ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షురాలు, కౌన్సిలర్ కొత్తకుర్మ మంగమ్మ, టీపీసీసీ కార్యదర్శి కొత్తకుర్మ శివకుమార్, కౌన్సిలర్ బొక్క రవీందర్‌రెడ్డి, సామ భీంరెడ్డి, స్వామిగౌడ్ పాల్గొన్నారు.

మరోసారి మోదీ అధికారంలోకి వస్తే
రాజ్యాంగంతో పాటు రిజర్వేషన్లు రద్దుచేయడం ఖాయం

● ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్

వనస్థలిపురం, మే 2(ఆంధ్రజ్యోతి): మోదీ చెప్పే గ్యారెంటీ అంటే మరోసారి దేశ ప్రజలను మోసం చేయడమేనని ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్ అన్నారు. గురువారం ఎల్‌బీనగర్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మధుయాష్కీగౌడ్ మాట్లాడారు. మరోసారి మోదీ అధికారంలోకి వస్తే రాజ్యాంగంతో పాటు రిజర్వేషన్లు రద్దు చేయడం ఖాయమన్నారు. పదేళ్ల బీజేపీ పాలనలో తెలంగాణకు చేసింది ఏమి లేదన్నారు. మోదీ ఇచ్చిన హామీలను విస్మరించారని, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇవ్వలేదని, రూ.75 లక్షల నల్లధనం తీసుకవస్తానన్న మాట నీటి మూటలయ్యాయి అన్నారు. రూ.57లక్షల కోట్లు ఉన్న అప్పును రూ.180లక్షల కోట్లకు తీసుకెళ్లాడని విమర్శించారు. రాష్ట్ర విభజన సందర్భంగా ఇచ్చిన హామీలను కూడ నేరవేర్చలేదని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం చేపడుతున్న ప్రజాపాలన, సంక్షేమ పథకాలకు మెచ్చి కాంగ్రెస్‌లో చేరినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, కార్పొరేటర్లు దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, సుజాతనాయక్, నాయకులు జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, రామ్మోహన్‌గౌడ్, షాలిని, శ్యాంచరణ్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మధుయాష్కీగౌడ్

రాగిడి లక్ష్మారెడ్డి విజయం ఖాయం

● ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

అల్వాల్, మే 2 (ఆంధ్రజ్యోతి): మల్కాజిగిరి లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి విజయం ఖాయమని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం వెంకటాపురం డివిజన్ సత్యసాయి కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన కార్నర్ మీటింగ్ సమావేశానికి ఆయన స్థానిక కార్పొరేటర్ సబితకిషోర్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలందరూ అంకిత భావంతో పనిచేసి కేసీఆర్ అడుగుజాడల్లో నడుస్తూ రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మోజార్టీతో గెలిపించాలన్నారు. ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి గత ప్రభుత్వ అభివృద్ధిని వివరిస్తూ బీఆర్ఎస్‌కు ఓటు వేసేవిధంగా కృషి చేయాలన్నారు. మల్కాజిగిరి, అల్వాల్ ప్రజలు రైల్వే చక్రబంధం నుంచి విముక్తి పొందాలంటే బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో రావుల అంజయ్య, శంకర్, సంపత్, మహేందర్, వెంకటస్వామి, అనంత్, వసుందర, అమృత, రమాదేవి, జనార్దన్ పాల్గొన్నారు.



కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి



కరపత్రం అందజేస్తున్న జహంగీర్ పాషా

రాగిడికి మద్దతుగా ఎన్నికల ప్రచారం

రామంతాపూర్ : రామంతాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో గురువారం సాయికృష్ణకాలనీ, సాయివెంకట్ కాలనీ, కేసీఆర్‌నగర్‌లలో నిర్వహించిన ఇంటింటి ఎన్నికల ప్రచార పాదయాత్రలో బీఆర్ఎస్ ఉప్పల్ నియోజకవర్గం ఎన్నికల ఇన్‌చార్జి జహంగీర్‌పాషా పాల్గొని కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కారు గుర్తుపై ఓటువేసి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మధుసూదన్‌రెడ్డి, సంపత్‌రావు, కొప్పు నర్సింగ్‌రావు, చాంద్‌పాషా, జహంగీర్, శ్రీకాంత్‌గౌడ్, డాన్ శ్రీను, సంధ్య, జానకి, స్వప్న, రాధమ్మ పాల్గొన్నారు.

పదవులు అనుభవించి పార్టీని వీడుతున్నారు

● బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ఎల్‌బీనగర్, మే 2(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ అధికారంలో ఉన్నన్ని రోజులు పదవులు అనుభవించిన కొందరు స్వార్థపరులు ఇప్పుడు పార్టీని వీడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆకుల అరవింద్‌కుమార్ గురువారం తన అనుచరులతో కలిసి కేటీఆర్ సమక్షంలో యువనాయకుడు పటోళ్ల కార్తీక్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొందరు స్వార్థపరులే పార్టీని వీడుతున్నారు కానీ ప్రజలు, సబ్బండ వర్గాలు మాత్రం పార్టీ వెంటే ఉన్నారన్నారు. కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ, సుశీలరెడ్డి, కొండల్‌రెడ్డి, బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు ఇంటూరి అంకిరెడ్డి, రిషి, లక్ష్మీనర్సింహారెడ్డి, సుధామ పాల్గొన్నారు.



కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ నేత ఆకుల అరవింద్, చిత్రంలో యువనేత కార్తీక్‌రెడ్డి, అరవింద్‌శర్మ

పట్నం సునీతామహేందర్‌రెడ్డిని గెలిపించాలి

● ఎల్‌బీనగర్‌లో కాంగ్రెస్ నేతల ప్రచారం

ఎల్‌బీనగర్, మే 2(ఆంధ్రజ్యోతి): మల్కాజిగిరి ఎంపీగా పట్నం సునీతామహేందర్‌రెడ్డిని గెలిపించాలని ఎల్‌బీనగర్‌లో కాంగ్రెస్ నేతలు గురువారం ఇంటింటి ప్రచారం చేశారు. లింగోజిగూడ డివిజన్ పరిధిలోని మజీద్‌గల్లీలో లింగోజిగూడ కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి, టీపీసీసీ ప్రతినిధి జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, ఎల్‌బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు రామ్మోహన్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాస్‌రావు, మల్లారపు శాలిని తదితరులు ఇంటింటికి తిరుగుతూ వంద రోజుల పాలనలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. హస్తం గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీధర్‌గౌడ్, పన్యాల జైపాల్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు రాజేశ్వరి, మైనారిటీ నాయకుడు జానిమియ, ఖాజాబాయ్, ప్రవీణ్‌రెడ్డి, జహంగీర్, బాబుగౌడ్, శ్రీధర్, షఫీ, భానుచందర్, రిజ్వాన్, గోపి, వెంకటేశ్, విజయ్, ఉమర్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కుతోనే బయటకొచ్చా

● మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

మంచాల, మే 2(ఆంధ్రజ్యోతి) : బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కు కావడంతోనే తాను బయటకొచ్చి కాంగ్రెస్‌ను గెలిపించుకున్నానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజలు కొట్టిన దెబ్బకు కారు షెడ్డుకు పోయిందని, అక్కడి నుంచి తుక్కుకే పోతుందని ఎద్దేవా చేశారు. రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్లలో భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌రెడ్డి గురువారం నిర్వహించిన ప్రచార యాత్రలో ఎమ్మెల్యేలు రాజగోపాల్‌రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ కుటుంబం పదేళ్ల తెలంగాణను దోచుకుతిందని దుయ్యబట్టారు. చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి ఓట్లువేసి భువనగిరి ఎంపీగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రచార యాత్రలో కాంగ్రెస్ నేతలు కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి, వెదిరె హన్మంతురెడ్డి, చీమల జంగయ్య యాదవ్, జెనిగె వెంకటేశ్‌యాదవ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాజగోపాల్‌రెడ్డి

తాటిచెట్టుపై నుంచి జారిపడి గీత కార్మికుడి మృతి

అబ్దుల్లాపూర్‌మెట్, మే 2(ఆంధ్రజ్యోతి): తాటిచెట్టుపై నుంచి జారిపడి గీత కార్మికుడు మృతి చెందిన సంఘటన అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు.. నల్గొండ జిల్లా సూరారం గ్రామానికి చెందిన బండమీది నాగరాజు(29) కుటుంబం రెండు సంవత్సరాల నుంచి అబ్దుల్లాపూర్‌మెట్ మండలం ఇనాంగూడ గ్రామంలో నివాసం ఉంటున్నారు. నాగరాజుకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. గీత కార్మికుడిగా జీవనం సాగిస్తున్నాడు. కాగా గురువారం ఉదయం గ్రామ శివారులోని బ్రిలియంట్ ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో తాటి ముంజలు దించేందుకు తాటిచెట్టు ఎక్కాడు. చెట్టుపై నుంచి ముంజలు దించుతుండగా ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి జారి పడ్డాడు. తల వెనుక భాగంలో బలమైన గాయాలు కావడంతో వెంటనే హయత్‌నగర్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అతడిని పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు ప్రకటించారు. విషయం తెలుసుకున్న అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి పంచనామా నిర్వహించారు. మృతుడి సోదరుడు మహేష్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



తాటిచెట్టుపై నుంచి పడి మృతి చెందిన నాగరాజు